ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -39 పేజీలు - 08 వెల - 06/- బుధవారం 21 మే 2025

# రేషన్ వాహనాలు రద్దు..!

## చౌక డిపోల్లోనే సరుకులు



- జూన్ 1 నుంచి అమల్లోకి
- లెదర్ అండ్ ఫుట్వేర్ పాలసీకి ఓకే
- అమరావతిలో అంతర్జాతీయ లా యూనివర్సిటీ
- రాజమండ్రిలో తెలుగు విశ్వ విద్యాలయం
- ఏలూరులో ఓపెన్‌యూనివర్సిటీ
- బయో గ్యాస్, సోలార్ ప్లాంట్లకు గ్రీన్ సిగ్నల్
- స్టార్ హెూటళ్లకు మార్గం సుగమం
- అదానీకి భూములకేటాయింపు
- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

## లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి



మిగతా 2లో

ప్రజా పంపిణీ వ్యవస్థలో జగన్ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకొచ్చిన మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (రేషన్ వాహనాలు) వ్యవస్థను రద్దుచేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. జూన్ 1 నుంచి లబ్ధిదారులకు చౌకధరల దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని నిశ్చయించింది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రం ఇంటికే డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించింది. దీపం ఫేజ్-3లో ఉచిత గ్యాస్ సిలెండర్ల రాయితీ సొమ్మును ముందుగానే లబ్ధిదారుల ఖాతాల్లో వేయాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం వెలగపూడి సచివాలయంలో సమావేశమైన మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

- రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం, అంతర్గత భద్రతకు ముప్పు: పవన్
- వారికి ఆధార్, ఓటరు, రేషన్ కార్డుల జారీపై తీవ్ర ఆందోళన
- కొందరు అధికారుల సాయంతోనే రోహింగ్యాలు స్థిరపడుతున్నారని పవన్ అనుమానం
- గతంలో బెంగాల్ నుంచి ఏపీకి భారీగా వలస వచ్చిన వైనం
- ఈ అంశంపై పోలీసులకు లేఖ రాశానని వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి




**హైదరాబాద్,మే 20, రిపబ్లిక్ న్యూస్ :-** రోహింగ్యాల అక్రమ వలసలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీవ్రతరం చేయడమే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు కూడా పెను ప్రమాదంగా పరిణమిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ప్రభుత్వ యంత్రాంగంలోని వ్యక్తుల సహకారంతోనే రోహింగ్యాలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, వారికి సులభంగా ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు కూడా అందుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టులో పవన్ కల్యాణ్ ఇవాళ జాతీయ మీడియాతో మాట్లాడారు.గతంలో, ముఖ్యంగా 2017-18 సంవత్సరాల మధ్యకాలంలో, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుంచి పెద్ద సంఖ్యలో రోహింగ్యాలు బంగారం పని నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు వలస వచ్చారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. మయన్మార్‌కు చెందిన ఈ రోహింగ్యాల వలసల వల్ల స్థానిక యువత తీవ్రంగా నష్టపోతోందని,

మిగతా 2లో

# విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

- కఠిన సవాళ్లు ఎంచుకుంటేనే ఉన్నత శిఖరాలు
- ఇక ప్రభుత్వ ఫలితాలపై పత్రికా ప్రకటనలు
- టెన్త్ టాపర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి లోకేశ్
- మంత్రి లోకేశ్‌తో సన్మానం ఊహించలేదు
- షైనింగ్ స్టార్స్-2025లో విద్యార్థుల స్పందన



2లో

# అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు

## స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ
## -రాసి పెట్టుకోండి...అంటూ జగన్ సీరియస్ వార్నింగ్



**అమరావతి,మే 20, రిపబ్లిక్ న్యూస్ :-** అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు.మిగతాది 2లో...

# రిమాండ్ పొడిగింపు

- ఏపీ లిక్కర్ స్కామ్... నిందితులందరికీ షాక్ ఇచ్చిన ఏసీబీ కోర్టు
- ఏపీ లిక్కర్ స్కాంలో ఏడుగురు నిందితుల రిమాండ్ పొడిగింపు
- జూన్ 3 వరకు నిందితులకు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు
- దర్యాప్తు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌కు కోర్టు ఆదేశం



**అమరావతి,మే 20, రిపబ్లిక్ న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఏడుగురు నిందితుల రిమాండ్‌ను విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం పొడిగించింది. నిందితుల ప్రస్తుత రిమాండ్ గడువు ఈరోజు ముగియడంతో, సిట్ అధికారులు వారిని కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, న్యాయమూర్తి నిందితుల రిమాండ్‌ను జూన్ 3వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప, కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డిలను ఈ ఉదయం సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా, కేసు దర్యాప్తు పురోగతిని తమకు తెలియజేయడం లేదని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారుమిగతాది 2లో...

# కెసిఆర్ కు నోటీసులు

## కాళేశ్వరం కమిషన్ దూకుడు



- విచారణలో మరింత వేగం
- కెసిఆర్ తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెలకు నోటీస్లు

**హైదరాబాద్,మే 20, రిపబ్లిక్ న్యూస్ :-**కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది.మిగతాది 2లో...

# జూన్ 2 నుంచి భూసర్వే

## అన్యాక్రాంత భూముల స్వాధీనం ఆపై పేదలకు కేటాయింపు..
## రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..




**ఉమ్మడి కరీంనగర్ మే 20, రిపబ్లిక్ న్యూస్ :-** వచ్చే నెల 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే పకడ్బందీగా నిర్వహిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలం, ఘనపూర్ గ్రామం, ఎలిగేడ్ మం డలం, ముప్పిరితోట గ్రామాల్లో భూ భారతి చట్టం -2025పై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మంత్రులు డి.శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..- ప్రతి రెవె న్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ నియామకం, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఎ వరకు

మిగతా 2లో

# పాతబస్తీ అగ్నిప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు...

- ఆరుగురు అధికారులతో కమిటీ
- పాతబస్తీ అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వ దర్యాప్తు
- ప్రమాద కారణాలు, సహాయ చర్యలపై నివేదిక



2లో

# రేషన్ వాహనాలు రద్దు..!

అమరావతి,**మే 20, రిపబ్లిక్ న్యూస్ :-**
రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ- ఏర్పాటు- చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం



కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ-మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. -టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు. రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసిక్తర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళు_న్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ- ఏర్పాటు- చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

(మొదటి పేజి తరువాయి)
వారికి దక్కాల్సిన ఉద్యోగావకాశాలు చేజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాలన్నది ఎప్పటినుంచో ఉన్న ప్రధాన డిమాండ్. తెలంగాణ ఉద్యమంలోనూ ఇది కీలక నినాదం. కానీ, దేశ సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలు ఇక్కడే తిష్టవేసి, మన యువత ఉపాధిని దెబ్బతీస్తున్నారు" అని పవన్ పేర్కొన్నారు. వారికి మన దేశంలో స్థిరపడేందుకు అవసరమైన గుర్తింపు కార్డులు ఎలా లభిస్తున్నాయన్న దానిపై ఆయన తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. "మన వ్యవస్థలోని కొందరు వ్యక్తులు వారికి సహకరించడం వల్లే ఇది సాధ్యమవుతోంది. దీనిపై లోతైన విచారణ జరగాలి. రోహింగ్యాలు మన పౌరులుగా మారి, మన అవకాశాలను ఎలా కొల్లగొడుతున్నారనే దానిపై ప్రజల్లో చైతన్యం రావాలి," అని ఆయన అన్నారు. ఈ వలసల వల్ల కేవలం నిరుద్యోగమే కాకుండా, అంతర్గత భద్రతకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రోహింగ్యాలు స్థానికులుగా మారడానికి సహకరిస్తున్న యంత్రాంగంపై కఠిన నిఘా ఉంచాలని, అంతర్గత భద్రత విషయంలో మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా తాను పోలీసు ఉన్నతాధికారులకు లేఖ కూడా రాసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి, తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు

(మొదటి పేజి తరువాయి)
ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీ-డీపీ పోటీ-కి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీ-డీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ -టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రి-టైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు.
చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

# విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

అమరావతి,**మే 20, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్ర విద్యా వ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ కూడా జరుగుతోందన్నారు. 'షైనింగ్ స్టార్స్' పేరుతో.. పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన 47 మంది విద్యార్థులను మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. ప్రముఖులు రచించిన తొమ్మిది రకాల పుస్తకాలను వారికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులను తలెత్తుకునేలా చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధన కోసం పట్టుదలతో ముందుకు సాగాలి. అనేక సవాళ్లు ఉన్నా విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. నేడు మీరు సాధించిన విజయంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. ఏపీ విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు పాఠశాలల తరహాలో ప్రభుత్వ ఫలితాలపై పేపర్లలో ప్రకటనలు జారీచేస్తాం. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలనే ఎంచుకోవాలి. జీవితంలో అనేక పరీక్షలుంటాయి. పరీక్షలను సవాలుగా తీసుకునేవారే విజేతలుగా నిలుస్తారు. జూన్ నెలాఖరుకు విద్యా సంస్కరణలు పూర్తిచేస్తాం" అని మంత్రి అన్నారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సమాజంలో కఠినమైన సమస్యలు రిష్కారమవుతాయన్నారు.విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సరదాగా సమాధానాలు చెప్పారు. మీరు చదువుకునేటప్పుడు పాఠశాలలో పరీక్షలు కష్టంగా ఉన్నాయా? అసెంబ్లీలో ప్రశ్నలు కష్టంగా ఉన్నాయా? అని సంతోష్ అనే విద్యార్థి ప్రశ్నించగా... 'రెండూ కష్టమైనవే. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో మూడు ప్రశ్నలు వచ్చాయి. వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి వచ్చింది. పాఠశాల రోజుల్లో నేను లాస్ట్ బెంచ్ విద్యార్థిని. అల్లరి బ్యాచ్ కూడా' అని సమాధానమిచ్చారు. అదృష్టాన్ని నమ్ముతారా? కష్టాన్ని నమ్ముతారా? అని ఓ విద్యార్థి ప్రశ్నించగా ఉన్నత స్థానాలకు చేరాలంటే కష్టానికి మించిన ప్రత్యామ్నాయం లేదని, ఈ విషయంలో మోదీ, చంద్రబాబు నుంచి ప్రేరణ పొందానని అన్నారు.

# జూన్ 2 నుంచి భూసర్వే

(మొదటి పేజి తరువాయి)
ఐదంచెల వ్యవస్థ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి అని అన్నారు. ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం అమలు చేస్తామని అన్నారు.భూసర్వేకు 6 వేల మంది ప్రైవేట్ సర్వేయర్లను నియమించి మూడు నెలల పాటు అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వీరి సంఖ్యను మొదటి విడతలో 1000కి పెంచుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు. ధరణిలో చిన్నచిన్న పొ ర పాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందని అన్నారు. ఎంతోమంది రైతులు న్యా య స్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సిసిఎల్ఐ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు.'10,956 గ్రామాల్లో రెవెన్యూ అధికారులు
జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10,956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్ర భుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, ఎంఎల్ఎలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిమాండ్ పొడిగింపు

.(మొదటి పేజి తరువాయి)
దీనిపై స్పందించిన న్యాయస్థానం, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు పురోగతిని సమగ్రంగా వివరిస్తూ లిఖితపూర్వక నివేదిక సమర్పించాలని దర్యాప్తు అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో, తమ కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని నిందితులు కోర్టును అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, మానవతా దృక్పథంతో అరగంట పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు వెసులుబాటు కల్పించారు.

# కెసిఆర్ కు నోటీసులు

(మొదటి పేజి తరువాయి)
కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో



ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు-చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు-
సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కొంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

# పాతబస్తీ అగ్నిప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు...

హైదరాబాద్,**మే 20, రిపబ్లిక్ న్యూస్ :-**
హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రమాదానికి గల కారణాలను లోతుగా విచారించేందుకు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు సూచించేందుకు ఆరుగురు సీనియర్ అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఈ కమిటీ వివరాలను వెల్లడించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సహాయక చర్యల్లో వివిధ శాఖల పనితీరుపై ఈ కమిటీ నిశితంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. అంతేకాకుండా, ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలను కూడా సూచించాలని కమిటీని కోరారు.



ఈ కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ సభ్యులుగా ఉన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఇలాంటి అగ్నిప్రమాదాలు మళ్లీ జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని ఆయన నొక్కి చెప్పారు. కమిటీ నివేదిక అందిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటారు.కాగా, గుల్జార్ హౌస్ చౌరస్తా సమీపంలోని ఒక భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. కింది అంతస్తులో దుకాణాలు ఉండగా, పై రెండు అంతస్తుల్లో వ్యాపారి కుటుంబం నివసిస్తోంది. ప్రమాదం జరిగిన రోజే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇంత పెద్ద దుర్ఘటన జరిగినా ముఖ్యమంత్రి ఘటనా స్థలాన్ని సందర్శించకపోవడం, సమీక్ష నిర్వహించకపోవడంపై విమర్శలు చేశారు.

# భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం కోసం పోరాడుతాం

## -శ్రీనివాసులు ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి..




**కర్నూలు ప్రతినిధి మే 20(రిపబ్లిక్ న్యూస్):** దేశంలో 60 శాతం ఉన్న యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా భగత్ సింగ్ ఉపాధి చట్టం కోసం ఏఐవైఎఫ్ భవిష్యత్తు పోరాటాలకు 17వ జాతీయ మహాసభలు తీర్మానం చేయడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తిరుపతిలో జరిగిన ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల తీర్మానాలు భవిష్యత్ ఉద్యమ కార్యచరణ పై కె శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో యువత ప్రధానంగా నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుంది అని ఉద్యోగ ఉపాధి కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే పనిలో ఉన్నారు, తప్ప యువత గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని కావున యువత ఉపాధి హక్కుల కోసం సమరశీల పోరాటాలకి ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు పిలుపు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీల భాగమైన కడప స్టీల్ ప్లాంట్ పరిశ్రమను ఏర్పాటు కోసం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకి ప్రభుత్వం నుండి తీసుకున్న రుణాలు మాఫీ చేయడం జరిగిందని కావున ఇలాంటి బడా కార్పొరేట్ కంపెనీల ఆస్తులను జాతీయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాల కొనసాగిస్తామని దాంతోపాటుగా భగత్ సింగ్ ఉపాధి హామీ చట్టం కోసం దేశవ్యాప్తంగా కాశీ నుండి కన్యాకుమారి వరకు రెండవసారి లాంగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఈ లాంగ్ మార్చ్ లో అధిక సంఖ్యలో యువత, యువకులు పాల్గొని ఉపాధి కల్పనే లక్ష్యంగా జరిగే పోరాటంలో యువకులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

# తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ లో పనిచేస్తున్న కెప్టెన్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి....





**కర్నూలు ప్రతినిధి మే 20(రిపబ్లిక్ న్యూస్):** తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో 500 వాహనాలలో దాదాపు 500 మంది డ్రైవర్లు పనిచేస్తున్నారు. ప్రస్తుతం అరబిందో సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వైద్య , ఆరోగ్యశాఖకు సేవలందిస్తున్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు మాట్లాడుతూ అరబిందో యాజమాన్యం గత ఏడు సంవత్సరాలుగా తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లకు అరబిందో యాజమాన్యం గత ఏడు సంవత్సరాలుగా నెలకు 8,800/బిరూపాయల వేతనాన్ని మాత్రమే యాజమాన్యం చెల్లిస్తుంది. గత మూడు నెలలుగా డ్రైవర్లకు వేతనం చెల్లించడం లేదు. ఆదివారం, వీక్లీ ఆఫ్ లు మరియు పండుగలకు చట్ట ప్రకారం అమలు చేయాల్సిన సెలవులు ఏవి కూడా అమలు చేయడం లేదని మాట్లాడారు. అరబిందో యాజమాన్యం మారుతున్న నేపథ్యంలో ఉద్యోగులస్తుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. యాజమాన్యంచే ఔట్ సోర్సింగ్ డ్రైవర్ల వేతనం అయిన రూ. 18,500/-లు చెల్లించాలని, యజమాని వాటా పిఎఫ్ ను యాజమాన్యమే చెల్లించాలి, విధి నిర్వహణకు అవసరమైన సెల్ ఫోన్ ఇవ్వాలి. సెల్ న్ రీఛార్జ్ చేయించాలని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలకు అదనంగా చేస్తున్న హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్, సినియర్ ఎనిమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ సేవలకు అదనపు వేతనం చెల్లించాలి. 8 గం?ల పనివిధానం అమలు చెయ్యాలని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లకు తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదురుగా ధర్నాను నిర్వహించారు.

## రవీంద్రలో గ్రామీణ మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమము






**కర్నూలు, ప్రతినిధి మే 20(రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక వెంకాయపల్లి నందు ఉన్న రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెరుగైన ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి ద్వారా గ్రామీణ మహిళలను సాధికార పరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బ్రిటిష్ కౌన్సిల్, యుకే లోని టీసైడ్ విశ్వవిద్యాలయం మరియు ఆర్?ఎంజెఐటి సొల్యూషన్స్ నేతృత్వంలో జరగనుంది. నందనపల్లి, వెంకాయపల్లి మరియు పసుపల గ్రామీణ మహిళలు 100 కు పైగా ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం మహిళలకు సాఫ్ట్ స్కిల్స్, పరిశ్రమల సంబంధిత నైపుణ్యాలు మరియు ఆచరణాత్మక అనుభవం లాంటి నైపుణ్యాలను నేర్పించడం జరుగుతుంది. తద్వారా మహిళలు పరిశ్రమలలో ఉద్యోగాలు సులువుగా సంపాదించుకోగలరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.కె. ఈ. శ్రీనివాసమూర్తి విచ్చేశారు, ఈ కార్యక్రమం ఆర్?ఎంజెఐటి సొల్యూషన్స్ నేతృత్వంలో మహిళలకు తర్ఫీదునిస్తున్నందుకు అందులో భాగమైనందుకు తనకెంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఉషారాణి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్?ఎంజెఐటి సొల్యూషన్స్ మేనేజర్/ ట్రైనర్ హూపేస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ కప్ హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



**కర్నూలు ప్రతినిధి మే 20 (రిపబ్లిక్ న్యూస్)**ఈనెల 23 నుంచి 26 వరకు ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్పూర్ లో జరగబోయే 36 వ జాతీయ స్థాయి ఫెడరేషన్ హ్యాండ్ బాల్ కప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు రియాజ్,జగదీష్,భువనేశ్వ లు ఎంపికైనట్లు జిల్లా సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను మంగళవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఫెడరేషన్ కప్పు పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# విద్యావకాశాలను మైనారిటీలు అందిపుచ్చుకోవాలి

## విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## డీ ఎస్ సి ఉర్దూ మెటీరియల్ విడుదల చేసిన మంత్రి ఫరూక్

**అమరావతి మే 20( రిపబ్లిక్ న్యూస్) :**
మైనారిటీలు విద్యావకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం( సి ఈ డి ఎం) తయారుచేసిన డి ఎస్ సి కోచింగ్ ఉర్దూ మెటీరియల్‌ను మంత్రి విడుదల చేసి అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం అవుతుందని, సమాజంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్య అవసరం, ఆవశ్యకత ఎంతో ముఖ్యమని అన్నారు. స్టడీ మెటీరియల్ విడుదల చేసి,డి ఎస్ సి కోచింగ్ నాణ్యత గురించి మంత్రి ఫరూక్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కోచింగ్ ప్రమాణాలు బాగున్నాయని మంత్రితో విద్యార్థులు చెప్పారు. డి ఎస్ సి అభ్యర్థులు చదువును ఇష్టపడాలని, విజయం సాధించడానికి దృఢ సంకల్పంతో కష్టపడి పనిచేయాలని మంత్రి సూచించారు. ఉన్నత పదవుల్లో మైనారిటీల ప్రాతినిధ్యం ఒక్క శాతం కూడా లేదని, విద్యా



సముపార్జనతో ఉన్నత లక్ష్యాలను సాధించి పౌర సేవలకు సిద్ధం కావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. డి ఎస్ సి లో మంచి ఫలితాలు సాధించేందుకు బహిరంగ మార్కెట్లో ఉర్దూ మీడియం కు సంబంధించి స్టడీ మెటీరియల్ కొరత తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా మెటీరియల్ తయారు చేయించడం జరిగిందని, ఉర్దూ మీడియం విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఫరూఖ్ షుబ్లి సిఈడిఎం డైరెక్టర్ యాకూబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈవో మొహమ్మద్ అలీ, వక్ఫ్ సర్వే కమిషనర్ షరీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలి

**ఇళ్ళ నిర్మాణాల్లో జీరో పని తీరు కనపరిచిన 183 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు షోకాజ్ నోటీసులు జారీ**

**ప్రభుత్వ సేవలపై ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా పని చేయాలి**

**ఉపాధి హామీ పనులు కల్పించకపోతే చర్యలు తప్పవు,**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ప్రతినిధి, మే 20: (రిపబ్లిక్ న్యూస్)**
నిర్దేశిత గడువులోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని, పురోగతి చూపకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి హౌసింగ్, ఉపాధి హామీ, యోగాంధ్ర క్యాంపెయిన్, ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 12 నాటికి నిర్దేశించిన లక్ష్యం 11706 ఇళ్ల కు గాను 6486 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 52 20 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉందన్నారు.. పెండింగ్లో ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత నెల రోజులుగా ఇళ్ళ నిర్మాణాల్లో జీరో పని తీరు కనపరిచిన 183 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఆర్డీవోలు, హౌసింగ్ అంశంపై తరచూ సమీక్షలు చేసి పురోగతిని చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. వెనుకబడిన మండలాల ఎంపీడీవోలతో మాట్లాడుతూ వచ్చే వారం నాటికి పురోగతి చూపకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వారానికి 4 సర్వీసులు చొప్పున నెలకు 16 ప్రభుత్వ సర్వీస్ ల మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారన్నారు..

పెన్షన్, అన్న క్యాంటీన్, రేషన్, దీపం 2, ఏపిఎస్ఆర్టిసి, పంచాయతీ సేవలు తదితర అంశాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. ఈ అంశాలకు సంబంధించి మంచి సేవలు అందించి ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు పని చేయాలన్నారు.. వచ్చే నెల నుండి రేషన్ కు సంబంధించి ప్రతినెల తహసిల్దార్లు,ఆర్డీవోలు, సి ఎస్ డి టి లు, ఏఎస్ఓను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. సిఎస్టిటి పది షాపులు, ఏఎస్ఓ లు 10 షాపులు, తహసిల్దార్లు 03, ఆర్డిఓలు 3 షాపులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎండియు ఆపరేటర్లు రేషన్ కార్డు దారులకు సరిగా రేషన్ ఇస్తున్నారా లేదా అని తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే డబ్బులు తీసుకున్న అంశం మీద గ్యాస్ ఏజెన్సీ ల మీద సమావేశాలను నిర్వహించి, డబ్బులు డిమాండ్ చేసిన గ్యాస్ డెలివరీ బాయ్స్ ను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆర్టీసీ బస్సుల్లో సరైనవసతులు, తాగునీరు తదితర అంశాల్లో దృష్టిపెట్టాలని ఏపీ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అలాగే విద్యుత్ శాఖకు సంబంధించి వోల్టేజ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని చెక్ చేసుకోవాలని, అలాగే పిఎం సూర్య ఘర్ గురించి ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పెన్షన్ పంపిణీలో ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని %సతీఖ్రు జూఃం% ని ఆదేశించారు.. ఇంటింటి నుండి చెత్త సేకరణ జరిగేలా చూడాలని డిపిఓను ఆదేశించారు. మే 21 నుండి జూన్ 21 వరకు మండల, గ్రామ స్థాయిలో యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలోను, మండలాల్లోనూ, మున్సిపాలిటీలోనూ యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు గాను మే 27 వ తేది ర్యాలీ లను నిర్వహించాలన్నారు.. మే 28వ తేదీన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మండల స్థాయిలో యోగా ఈవెంట్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రంగోలి, ఇతర అంశాల మీద పోటీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఉపాధి హామీ పనుల కల్పనలో జూన్ నాటికి 90% లక్ష్యం సాధించాలని ఆదేశాలు జారీ చేశామని, అయినప్పటికీ ఉపాధి హామీ పనులు కల్పించడం లో వెనుకబడ్డంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో కూలీలకు పనులు కల్పించడానికి చాలా అవకాశం ఉందని, కేవలం నిర్దేశించిన లక్ష్యంలో 36 శాతం మాత్రమే పనులు కల్పించారని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే పని చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎంపీడీవోలను, ఏపీ ఓ లను హెచ్చరించారు.. 2025 ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు నిర్దేశించిన లక్ష్యాల్లో హాలహర్వి మండలం కేవలం 23 శాతం మాత్రమే పురోగతి సాధించిందని, హాలహర్వి మండల ఎంపిడిఓ, ఏపిఎమ్ ల నుండి సంజాయిషీ కోరాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు..

# కర్నూలు-విజయవాడ మధ్య జులై 2 నుండి విమాన సర్వీసు ప్రారంభం.

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు, ప్రతినిధి మే 20(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టి.జి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# పార్టీ తమ కార్యకర్తల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తుంది

## : మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ



**డోన్ :- ప్రతినిధి మే 20 (రిపబ్లిక్ న్యూస్)**
డోన్ పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీలో నివసించే షేక్ ఖాజా బాషా విద్యుత్ షాక్‌తో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై, ఆయన కుటుంబానికి పార్టీ తరపున ఆర్థిక సాయం అందింది. డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పార్టీ సభ్యత్వంగా తీసుకున్న రూ.100 భీమా పథకం ద్వారా లభించిన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సుజాతమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ,"ఈ సాయం మీ కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరటనిచ్చి, ధైర్యంగా జీవితం కొనసాగించేందుకు ఉపయుక్తపడుతుంది" అని తెలిపారు. పార్టీ తమ కార్యకర్తల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తుందని పేర్కొంటూ, "తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది" అని హామీ ఇచ్చారు. ఈ సహాయం టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా అందించబడింది, ఇది పార్టీ కార్యకర్తల భద్రత కోసం తీసుకున్న ఓ మానవీయ చర్య అని సుజాతమ్మ తెలిపారు.

# ఆక్రమణలపై గట్టి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 20 :** నగరంలో పండమేరు, నడిమివంక, వంకలు, తదితర కాలువల ఆక్రమణలపై గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో పండమేరు, నడిమివంక, వంకలు, వాగులు ఆక్రమణలపై ఇప్పటికే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఆక్రమణదారుల ఇంటికి నోటీసులు అతికించాలని, అదే విదంగా ఆక్రమణ దారుల చేతికి కూడా నోటీసులు ఇవ్వాలని, పెయింటింగ్ కూడా వేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆక్రమణదారులపై గట్టి చర్యలు తీసుకుంటేనే భయం ఉంటుందన్నారు. సర్వే అధికారులు ఆక్రమణలపై సర్వే చేయాలన్నారు. సంబంధిత ఆర్డీవో, తహసిల్దార్లు, జాయింట్ కలెక్టర్ తో ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో మాట్లాడాలన్నారు. వాగులు, వంకల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉండరాదని, వర్షం వచ్చినా నీరు నిలబడకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. నగరంలోని అన్ని డ్రైన్లలో నీరు వెళ్లేందుకు ఎలాంటి అవరోధాలు లేకుండా హైవేలా ఉండేలా శుభ్రం చేయాలన్నారు. ఆర్డిటి వద్దనున్న పండమేరు వంక నుంచి అనంతసాగరం చెరువు వరకు శుభ్రంగా కనిపించాలని, అక్కడి నుంచి సింగమల చెరువు వరకు సాఫీగా నీరు వెళ్లేందుకు ఎలాంటి అవరోధం లేకుండా చూసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్ హుస్సేనీ, నగరపాలక సంస్థ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడులో టీడీపీ కార్యకర్త

# ఆత్మహత్యాయత్నం



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 20:** అర్బన్ నియోజకవర్గంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కమ్మ భవన్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన మినీ మహానాడు నిర్వహించారు. మినీ మహానాడు ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతున్న సందర్భంలో టిడిపి ఎస్.సి సెల్ నగర అధ్యక్షుడు వెంకటేశులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో తమపై కేసులు పెట్టించుకుని కష్టపడినా కూడా అర్బన్ నియోజకవర్గంలో తమకు న్యాయం జరగలేదని ఆవేదన చెందాడు. టిడిపిలో తనకు అన్యాయం జరిగిందంటూ మనస్థాపం చెందిన కార్యకర్త ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధుల ముందే తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగాడు. దాంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు

## పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన సమస్యలను పరిశీలిస్తున్నఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**మంత్రాలయం మే21(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం మండలం నందు పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన సుంకేశ్వరి గ్రామంలో గ్రామ సచివాలయం నందు రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా రీ సర్వే సంబంధించిన ప్రక్రియ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి సమీక్షించి అనంతరం పి. జి.ఆర్.ఎస్ వచ్చిన రైతుల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ రవి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, మండల సర్వేయర్ అశోక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు.



**వెలుగోడు మే 20 రిపబ్లిక్ న్యూస్** ప్రముఖ చలనచిత్ర సినీ నటుడు, మ్యాన్ ఆఫ్ మాసేస్ జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలను వెలుగోడు పట్టణంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ మండల ప్రెసిడెంట్ . ఎస్ ఎం వలి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అభిమానుల సమక్షంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని తమ అభిమాన నటుని పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ మండల వైడ్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఆ అసోసియేషన్ ద్వారా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు వెంకటేష్, ప్రసాద్, మస్తాన్, సల్మాన్, ఆసిఫ్, తులసి, రాజు, హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి నాగరాజు కృషితో

# త్వరలోనే ప్రారంభం కానున్న

## కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు

### -జులై 2 నుంచి విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు ఎం.పి కి తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




**కర్నూలు ప్రతినిధి మే 20(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కృషితో కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు త్వరలో నే ప్రారంభం కానున్నాయి.. విజయవాడ కు విమాన సౌకర్యం పై ఎం.పి నాగరాజు ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలు మార్లు విన్నవించుకున్నారు.. తాజాగా ఈ నెల 16వ తేదీన జిల్లాకు వచ్చిన మంత్రి కి ఇదే విషయం పై వినతిపత్రం సమర్పించారు.. దీని పై వెంటనే స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు త్వరలోనే విమాన సర్వీసు ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.. ఈ మేరకు మంగళవారం మంత్రి స్వయంగా ఎం.పి కి ఫోన్ చేసి జులై 2 వ తేదీ నుంచి కర్నూలు టూ విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.. దీంతో మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎం.పి కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్నో ఏళ్లుగా ఉన్న విజయవాడ విమాన సర్వీసు కళను ఎం.పి సాకారం చేయడంతో జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేశారు..

# లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలనిరసన





**కర్నూలు ప్రతినిధి మే 20 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్తంగా భాగంగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలని ప్రధాన డిమాండ్లతో కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కేంద్ర కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ఏఐటియుసి నగర కార్య దర్శి జి చంద్రశేఖర్ సి.ఐ.టి.యు ఓల్డ్ టౌన్ కార్యదర్శి విజయ్ అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి ఏ.ఐ.టి. యు.సి రాష్ట్ర కార్యదర్శి జే లలితమ్మ, %జ.×.ు.ఖ%.జిల్లా అధ్యక్షులు పి.ఎస్. రాధాక్రిష్ణ,ఎస్.మునెప్ప మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ వలన కార్మిక వర్గం కనీస వేతనం ఉద్యోగ భద్రత ఎనిమిది గంటల పని విధా నం సమ్మె హ క్కు కోల్పోయేటు వంటి పరిస్థితి ఏర్పడిందని తక్షణ మే లేబర్ కోడ్లను రద్దు చేయా ల ని ఆమె డి మాండ్ చేశారు. మరి యు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేసేటు వంటి స్కీం వర్కర్లను గౌరవేతనం పేరుతో శ్రమను దోచుకుంటున్నారని తక్షణమే ఆ శ, అంగన్వాడి, మధ్యాహ్న భోజ నం కార్మికులు,స్కూల్ ఆయాల ను స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి కార్మిక చట్టాల ప్ర కారం కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ ఐ సమాన పనికి సమాన వేతనం గ్రాజిటీ అమలు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం మాట్లా డుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నల్ల చట్టాలను రద్దు చేస్తా నని,స్వామినాథన్ సిఫార సులు అమలు చేస్తానని, రైతుల పండిం చిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టాన్ని చేస్తామని చెప్పి మాట తప్పడని విమర్శిం చారు. తక్షణమే కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని దానికి చట్టబద్ధత క ల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ మాట్లాడు తూ పేదరిక నిర్మూలన కొరకు చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 200 రోజులు పని దినాలు చేసి రోజు కూలి 600 రూపాయలు పెంచా లని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిం చాల ని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు సుంకన్న ఐఎఫ్టియు జిల్లా నాయకులు సురేష్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మహేష్ ఏఐటీయూసీ నగర డిప్యూటీ కార్యదర్శి టి రామాంజనేయులు ఈశ్వర్,నల్లన్న మహేష్ ఆశ వర్క ర్స్ యూనియన్ నాయకు రాలు రమజాబి,రేణుక,రాము,నాగరా జు,రైతు జిల్లా సహా య కార్యదర్శి దంబోలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఫార్మసీ విద్యార్థులకు స్టైఫండ్ విడుదల చేసిన పి సి ఐ

### : కొత్తూరు సత్యం

**కర్నూలు ప్రతినిధి మే 20(రిప బ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది జిపిఏటి అర్హత పొందిన ఎం ఫార్మసీ విద్యార్థులకు, ప్రధాన మంత్రి స్కాలర్షిప్ ఫర్ ఫార్మసీ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ (%ూమీూూూ%) పథకం కింద తమ నెలవారీ స్టైపండును పిసిఐ మంజూరు చేయడం పట్ల జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. గత ఎనిమిది మాసాలుగా విద్యార్థులు స్టాఫ్ అండ్ కోసం ఎదురు చూశారని విడుదల చేయాలని కోరగా విద్యార్థులకు రెండు మాసాల స్టైఫండ్ విడుదల చేయడం పట్ల ఆయన అభినందించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ స్టైపెండ్ ఇప్పుడు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%ూజ×%) ద్వారా నడిపించబడుతోందని అయితే, భారీగా ఆలస్యం జరగడం వల్ల విద్యార్థులు ఆర్థికంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారని వచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మునుపటి సంవత్సరాల్లో, ఈ స్టైపెండ్ను ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (%ూ×జుజు%) సమర్థవంతంగా నిర్వహించేదని. విద్యార్థులకు నెలకు నెలగా చెల్లింపులు సకాలంలో అందేవి ఆయన తెలిపారు. కానీ 2024 విద్యాసంవత్సరం నుండి, ఈ బాధ్యతను %ూజ×% తీసుకుంటున్నప్పటి నుండి విడుదల కాలేదన్నారు . 2024లో ప్రవేశించిన విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా అందడం లేదని పలువురు విద్యార్థులు తన దృష్టికి తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించి ఫార్మసీ విద్యార్థులకు రెండో మాసాల స్టైఫండ్ విడుదల చేయడం పట్ల విద్యార్థులు తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు అన్నారు

పి సి ఏ విడుదల చేసిన నగదు కెనరా బ్యాంక్ విద్యార్థుల ఖాతాలో పడిందని జనతా ఫౌండేషన్ ను విద్యార్థులు అభినందించారు అదేవిధంగా తమ సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వానికి చేరవేసిన మీడియాను కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు

%ఙూూ% 2023 అర్హులు కానీ 2024లో అడ్మిషన్ తీసుకున్నవా. వారు ప్రతి నెల ?12,400 స్టైపెండ్ పొందాల్సి ఉంది ప్రస్తుతం రెండు మాసాల స్టైఫండ్ విడుదల చేశారని మిగతా మాసాల స్టాఫ్ ను కూడా త్వరలో విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు . .

ఇప్పుడు విద్యార్థులు %ూజ×%ని కొన్ని ముఖ్యమైన అంశాలపై విద్యార్థులు అభ్యర్థిస్తున్నారని

1. స్టైపెండ్ చెల్లింపులపై స్పష్టమైన టైమ్‌లైన్ జారీ చేయాలి,
2. పూర్తి పారదర్శకతతో స్టేటస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి,
3. %ూమీూూూ% గ్రీవెన్స్ రీడ్రెస్ మెకానిజంను ప్రారంభించాలి అన్నారు

పరిస్థితి ఇంకా కొనసాగితే, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని విద్యార్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని వెంటనే మిగతా మసాలా స్టైఫండ్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎట్టకేలకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక

### జనసేనకి చెందిన గోవింద్‌రెడ్డి ఏకగ్రీవం

విశాఖపట్టణం,**మే 20(రిప బ్లిక్ న్యూస్)**
ఉత్కంఠ రేపుతూ వచ్చిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎట్టకేలకు ముగింది.. విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అలకవీడి కౌన్సిల్ సమావేశానికి టీడీపీ సభ్యులు 59 మంది హాజరయ్యారు.. సోమవారం కోరం లేక విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడిన విషయం విదితమే.. సోమవారం జరగాల్సిన ఈ ఎన్నిక కోరం లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవీఎంసీ డిప్యూటీ–మేయర్ ఎన్నికకు మొత్తం 56 మంది కార్పొరేటర్లు కావాల్సి ఉండగా.. నిన్ని జరిగిన ప్రత్యేక సమావేశానికి 54 మంది కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యారు. దీంతో డిప్యూటీ– మేయర్ ఎన్నికమంగళవారానికి వాయిదా పడింది.. అయితే, కోరం లేక ఎన్నిక నిలిచిపోవడంపై టీడీపీ, జనసేన హైకమాండ్ సీరియస్ అయ్యింది.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రంగంలోకి దిగారు.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా పలువురు నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు.. అసంతృప్త కార్పొరేటర్లను బుజ్జగించి దారిలోకి తీసుకొచ్చారు ఎమ్మెల్యేలు.. దీంతో, ఇవాళ 59 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడం.. కోరం ఉండడంతో.. డిప్యూటీ– మేయర్ ఎన్నికను పూర్తి చేశారు.. గత జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... అయితే జీవీఎంసీ మేయర్ హరి కుమారిపై కూటమిలోని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.. మేయర్‌గా టీడీపీ నేత ప్రమాణస్వీకారం చేశారు.. అలాగే డిప్యూటీ– మేయర్‌పై సైతం అవిశ్వాస తీర్మానం పెట్టారు.. కూటమిలో పదవుల పంపకాల్లో భాగంగా.. డిప్యూటీ– మేయర్ పదవి జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించినా.. కొందరు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకండంతో కాస్త ఆలస్యం అయ్యింది..

# ప్రజాశక్తి విలేఖరి పై ఫేక్ ప్రకటనలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ... సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేష బాబ్జి డిమాండ్




**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 21,( రిపబ్లిక్ న్యూస్) :** ప్రజాశక్తి విలేఖరి ముమ్మిడి లక్ష్మణ్ ను కించపరుస్తూ, ఆయనను డీగ్రేడ్ చేస్తూ, అవమానం చేస్తూ ఫేక్ ప్రకటనలు ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మట్టి మాఫియా పై పోరాడుతున్న రైతులకు ముమ్మిడి లక్ష్మణ్ సంఘీభావం ప్రకటించడం తో అందుకు ప్రతి చర్యగా అతనిని కించపరుస్తూ దుష్ ప్రచారం చేస్తున్న వాళ్ళు మట్టి మాఫియాలే అన్నారు. ఆయన నకిలీ విలేకరి అని ప్రచారం చేస్తున్నారని అయితే ఆయన ప్రజాశక్తిలో గత 20 ఏళ్లుగా సేవలందిస్తున్నారన్నారు. ఆయన నకిలీ విలేకరి కాదాని ప్రజాశక్తి విధానాలకు, విలువలకు కట్టుబడి ఈ కాలమంతటా సేవలు అందించారు, అందిస్తూ ఉన్నారన్నారు. ఆయనపై ఎవరో పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు, ఆయనను అరెస్టు చేసినట్లు ఫోటో షాప్ లో ఒక ఫేక్ పోస్టర్ తయారు చేశారన్నారు. పోలీసులు అరెస్టు చేయకుండానే చేసారని తప్పుడు ప్రకటన ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలన్నారు. మట్టి మాఫియా కు నిజాయితీ ఉండి ఉంటే తమ పేరు, ఇంటి పేరు ఊరు తోటే ప్రకటన ఇచ్చి ఉండేవారన్నారు. మట్టి తవ్వకు పోవడానికి వ్యతిరేకంగా ఆ గ్రామ రైతులు ఉద్యమించారన్నారు. వారికి సూచనలు, సలహాలు లక్ష్మణ్ ఇచ్చారన్నారు. అందుకు లక్ష్మణ్ పై కక్ష గట్టారన్నారు. ఇలాంటి తాటాకు చప్పళ్లకు ఎవరు భయపడరన్నారు. ఈవిషయం పై తాము పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తున్నామన్నారు. మట్టి మాఫియా కు వ్యతిరేకంగా స్ట్రగల్ కొనసాగుతుందని, దువ్వ శేషబాబ్జి తెలియ చేశారు.

# వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ సాయం




**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 20, ( రిపబ్లిక్ న్యూస్)**

వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ ట్రస్ట్ సహాయపడుతుంది అందులో భాగంగా మంగళ వారం డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ బుల్ ట్రస్ట్ కార్యాలయంలో సుమారు ఒక లక్ష 25 వేల రూపాయలు విలువ చేసే సహాయాన్ని అందించారు. ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి ల్యాప్ టాప్, డిగ్రీ చదువుతున్న నలుగురు విద్యార్థులకు స్కాలర్, మధు మేహ వ్యాధితో బాధపడుతున్న ఐదేళ్ల బాబుకు 3 నెలలకు సరిపడ మందులు, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక మహిళకు 3 నెలలకు సరిపడ్డ మందులు మొత్తం అన్ని కలిపి ఆ ఏడుగురుకి లక్ష ఇరవై ఐదువేలు రూపాయలు విలువ చేసే సేవా కార్య కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఆడిటర్, రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థి తాళ్లూరి శ్రీనువాసు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య లకు సంబంధించిన సేవా కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయని, బాగా చదువుతున్న విద్యార్థులను వీలైనంత వరకు ట్రస్ట్ ద్వారా తమ పూర్వ విద్యార్థుల సహకారంతో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణి, ఎ సరళ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల 3 నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

### తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 20,( రిపబ్లిక్ న్యూస్ )**

తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ గా పనిచేస్తున్నటువంటి కార్మికులకి తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు అయిన తల్లిని బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏర్పాటుచేసిన ఈ సేవలను ఈ డ్రైవర్లు చాలా నిబద్ధతతో నిర్వహిస్తూ ఉన్నారు. అంత నిబద్ధతగా నిర్వహిస్తున్న డ్రైవర్లు యొక్క జీతాలు మాత్రం ప్రభుత్వం చిత్తశుద్ధితో చెల్లించడం లేదు కేవలం వీరికి నెలకు 7800 మాత్రమే వేతనం వస్తుంది ఆ వేతనం కూడా గత మూడు నెలల నుంచి బకాయి పెట్టి ఉంచారు. ఇచ్చే వేతనం అరకొరకగా ఉంటూ అది కూడా మూడు నెలల నుంచి బకాయి పెడితే ఏ విధంగా డ్రైవర్లు కుటుంబాల్ని గడపాలని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. మార్కెట్లో ధరలు




రోజురోజుకు పెరిగిపోతుంటే వీరు వేతనాలు మాత్రం ఏమాత్రం పెంచకుండా ఉండడం చాలా దారుణం అని అన్నారు. ఈ నెలతో కాంట్రాక్ట్ గడువు ముగుస్తున్న తరుణంలో ఈ వ్యవస్థను ప్రభుత్వము నేరుగా నిర్వహణ చేయాలని డ్రైవర్లకు జీతాలు కూడా ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. డ్రైవర్ల సమస్యల కోసం సిఐటియు కార్మిక సంఘం డ్రైవర్ల ఐక్యం చేసి ఎంతటి పోరాటానికైనా



సిద్ధపడుతుందని అటువంటి పరిస్థితులు ప్రభుత్వం రానివ్వకుండా సమస్యలు పరిష్కారం చేయడంలో కృషి చేయాలని అన్నారు. తొలుత తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి తల్లి బిడ్డ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వద్ద వచ్చి ధర్నా చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కి అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ సాయికుమార్ మల్లికార్జున రావు , చిన్న బాబు కుమార్,.సుభాశ్,.రమణ, విజయ్, శంకర, నరేష్, సతీష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాల్సిందే

### - కేంద్ర కార్మిక సంఘాలు - 26వేలు వేతనం లేనిదే రోజు గడవని పరిస్థితిలో ధరలు

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 20, (రిపబ్లిక్ న్యూస్)**

కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం 26,000 చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజు మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడులు పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు, మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్,




బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజులో బానిసబ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. కావున కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కార్మికులకు లభించిన హక్కులను సైతం రద్దు చేస్తున్నారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకారమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకట్రావు, ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి భారతి, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రకాశరావు, పెంక్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, వివోఏ జిల్లా ఉపాధ్యక్షురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందికొట్కూరు రూరల్ సీఐ జన్మదిన వేడుకలు










**నందికొట్కూరు,మే 20, (రిపబ్లిక్ న్యూస్) :**

శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తూ, ఆపదలో ఉన్నారంటే అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా వచ్చి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రమణ్యం జన్మదిన వేడుకలు నందికొట్కూరు లో ఘనంగా జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు తన విధులు నిర్వర్తిస్తూనే తనకంటూ నందికొట్కూరు నియోజకవర్గంలో ఒక ప్రత్యేకత ను చాటుకున్నారు. మంగళవారం నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం జన్మదినం కావడంతో నియోజకవర్గంలో ఉన్న మిడుతూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల , నందికొట్కూరు మండలాల నుండి రాజకీయ నాయకులు, విద్యార్థి, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, వేలాది మంది వచ్చి సీఐ సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నందికొట్కూరు అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నందికొట్కూరు రూరల్ సర్కిల్ పరిధిలోని జూపాడుబంగ్లా ఎస్ ఐ లక్ష్మీనారాయణ, బ్రాహ్మణకొట్కూరు ఎస్ ఐ తిరుపాలు, మిడుతూరు ఎస్ ఐ ఓబులేష్, ముచ్చుమర్రి ఎస్ ఐ చంద్రశేఖర్, అందరూ కలిసి సీఐ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. నందికొట్కూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా ప్రజల నుండి మంచి అభిమానాన్ని సంపాదించుకున్నారు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం..తనకు శుభాకాంక్షలు తెలిపి ఇంతలా అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకుల మధ్య అభివృద్ధి పై వార్

### పోట పోటీగా నినాదాలు -బిఆర్ఎస్-కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట మండల కేంద్రంలో హై టెన్షన్







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం మే 20 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో అభివృద్ధి పై చర్చ విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు పరస్పర సవాళ్లకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది గత పదేళ్లలో అభివృద్ధి పై చర్చిచేందుకు వచ్చిన నేతలు వాగ్వాధానికి దిగారు అంతకు ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాత బస్టాండ్ నుండి ర్యాలీ గా బయలు దేరారు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై శీలం లక్ష్మణ్ లు అక్కడి చేరుకొని ఇరు వర్గాలను అదుపులోకి తీసుకున్నారు దీంతో అక్కడ పరిస్థితి నియంత్రణకు వచ్చింది కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీఆరెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## తిరుపతి లో దళిత విద్యార్థి పై జరిగిన దాష్టికాన్ని సుప్రీమ్ కోర్ట్ లో ప్రశ్నించిన ఉద్యమ కెరటం

## దాసరి చెన్నకేశవులు అన్నకి విప్లవ నీలి జై భీంలు

### : 'రిపబ్లిక్ నెట్వర్క్ నాయకులు వల్లత్తూర్ ఉదయకుమార్, బుల్లెట్ బాబు".



**చిత్తూర్ టౌన్ 20 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్):**

ప్రస్తుత ప్రభుత్వ పాలనలో దళితుల మీద పేరుగుతున్న అణిచివేతని ప్రశ్నించడానికి సరైన రాజకీయ వేదిక లేని పరిస్థితిలో రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ( భీమ్ రావు అంబేద్కర్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు దళితుల అణిచివేతని దిక్కరించి పోరాటం చెయ్యడం పై తమ సమస్త అభినందనలు తెలుపుతున్నట్టు, చిత్తూరు జిల్లా రిపబ్లిక్ నెట్వర్క్ ప్రధాన కార్యదర్శి బుల్లెట్ బాబు గారు రిపబ్లిక్ మీడియాతో తెలిపారు, తిరుపతి విద్యానికేతన్ దళిత విద్యార్థి జేమ్స్ పై జరిగిన దాష్టికాన్ని ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో దాసరి చిన్నకేశవులు మెండమస్ కేసు వెయ్యడాన్ని అతను హర్షిం వ్యక్తం చేశారు !రిపబ్లిక్ మీడియా తో రిపబ్లిక్ నెట్వర్క్ చిత్తూర్ జిల్లా అధ్యక్షులు వల్లత్తూర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అణిచివేతని ఏదిరిస్తూ నిరంతర రాజిలేని పోరాటం సాగిస్తున్న 'ఏకైక నాయాకుడు', 'వివక్ష అనుభవించే దళితుల పక్షపాతి', దాసరి చిన్నకేశవులు అన్న గారికి అభినందనలు తెలుపుతూన్నాం అంటూ, తాము తమ సంస్థ అతని పోరాటానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు!!

## 102 తల్లి బిడ్డ ఎక్ప్రెస్స్ లొ పనిచేసే కెప్టెన్ (డ్రైవర్) లు తమ జీతం ఆలస్యం పై కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా నిరసన






**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 20 మే 2025 (రిపబ్లిక్ న్యూస్ ):** 102 తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ లొ గత 2016 సంవత్సరం నుండి పనిచేస్తున్న డ్రైవర్ ( కెప్టెన్ ) లకు 7870/- మాత్రమే జీతం ఇస్తునందున, డ్రైవర్లకి పూర్తి ప్రభుత్వం నియమాలకు అనుకూలంగా జీత్తం చెల్లించాలి అంటూ, డ్రైవర్ ( కెప్టెన్ ) ల సి. ఐ. టి.యు సంగం,'ఈ రోజు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా నిరసన తెలుపుతూ 102 డ్రైవర్లకు మూడు నెలలుగా పెండింగ్ లొ ఉన్న శాలరీలును వెంటనే చెల్లించాలి అంటూ తమకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించుకొన్నారు, కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం అనంతరం సి.ఐ.టి.యు యూనియన్ తరపున సంగం నాయకులు జాయింట్ కలెక్టర్ గారిని కలిసి ప్రభుత్వం వెంటనే 102 డ్రైవర్లకు న్యాయం చేయవలసినదిగా అర్జీ సమర్పించి ప్రభుత్వనికి తమ ఆవేదన తెలుపుకున్నారు!

# లారీ ఢీ కొట్టిన పెళ్లి బస్సు

## హైవే 163 పై రంగాపూర్ వద్ద ఘటన -ఘోర రోడ్డు ప్రమాదం 4 అక్కడికక్కడే మృతి



జెసిబి సహాయంతో ఇరుక్కున్న మృతదేహాలను తీస్తున్న పోలీసులు స్థానికులు



తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు పోలీసులు

**వికారాబాద్ జిల్లా 20 మే ( రిపబ్లిక్ న్యూస్)**
పెండ్లి రిసెప్షన్ కు వచ్చి తిరిగి స్వగ్రామానికిబయలుదేరుతున్న ఓ పెళ్లి బస్సుఆగి ఉన్న లారీని వెనుక మంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగంలో కూర్చున్న నలుగురు ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన వారు పరిగిలో చిన్న డిన్నర్ ఉండడం వల్ల ట్రావెల్స్ బస్సు లో వచ్చారు. డిన్నర్ ముగించుకొని తిరుగు ప్రయాణంలో పరిగి మండలం రంగాపూర్ శివారులో హైవే 163 పై ఆగి ఉన్న లారీని ఈ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలమ్మ ,(60)హేమలత (30) మల్లేష్ (26) సందీప్ (28) లు బస్సులో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులో ఇరుక్కున్న మృతదేహాలను జెసిబి ,పోలీసులు, స్థానికుల సహాయంతో బయటికి తీసి పరికగి మార్చురికి తరలించారు. గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ఈ బస్సులో సుమారు 60 మంది ఉన్నట్లు తెలిపారు. చిన్న డిన్నర్ ముగించుకుని తిరిగి వెళుతుండగా సోమవారం అర్ధరాత్రి దాటాక సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. హైవే రోడ్డుపైన భారీ యాక్సిడెంట్ కావడంతో మృతదేహాలను బయటికి తీయడం, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడం తో రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. హైవే రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి.

# పోలీసులు మీ కోసం

## వేసవి లో విద్యార్థులకు శిక్షణ శిభిరాలు -విద్యార్థులలోని నైపుణ్యం పెంచటం లక్ష్యం









**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా ఎస్. పి అఖిల్ మహాజన్ ఐ పి ఎస్ ఆదేశాను సారం మండలం లోని పోలీసు అధికారులు వేసవి శిక్షణ శిభిరలు ఇచ్చోడ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం విశిష్ట శిక్షణ తరగతులు వేసవి సెలవులను సద్వినియోగంచేసుకుంటూ విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించేందుకు వేసవి సెలవుల శిభిరలను ప్రారంభించటం జరిగింది. మే 5వ తేదీ నుండి 21వతేదీ వరకు జరిగాయి ఈ శిక్షణ శిబిరంలో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతివరకు చదువుతున్న విద్యార్థులకు వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారావారి ప్రతిభను మెరుగుపర్చడం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ తరగతులు ప్రతి రోజు ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు నిర్వహించబడుతున్నాంయి. విద్యార్థులకు బోధనతోపాటు బహుముఖాభివృద్ధి కలిగేలా ఆటలు, పాటలు,కంప్యూటర్ విద్య, వ్యాయామ శిక్షణ, డ్రాయింగ్, పేపర్ ఆర్ట్, కుట్టుపనులు, అల్లికల తయారీ వంటి సృజనాత్మక శిక్షణలు అందించబడుతున్నాయి. అంతేకాకుండా సైన్స్ ప్రయోగాలు, స్పోకెన్ ఇంగ్లీష్, కథా ప్రదర్శనలు (మాల్గుడి డేస్ వంటి నాటి మధురమైన కథలతో) ద్వారా విద్యార్థులమనోభావాలను ప్రభావితం చేసేలా శిక్షణ కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పోలీసులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అందరూ ఉత్సాహంగా సహకరిస్తున్నారు. పాఠశాలలో ఈ విధంగా సాగుతున్న శిక్షణా తరగతులు విద్యార్థుల లోపలి ప్రతిభను వెలికితీయడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి ఒక్కరుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఆకాంక్షించారు. విద్యతోపాటు వినోదాన్ని మేళవించిన ఈ శిక్షణాశిబిరం విద్యార్థులకి ఒక గుర్తుండిపోయే అనుభూతిగా మిగిలిపోతుందనేనమ్మకం పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది బీఆరెస్ ప్రభుత్వం

## నియోజకవర్గానికి మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి శున్యం

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం మే 20 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ
2018 సంవత్సరంలో నన్ను ధర్మపురి ప్రజలు గెలిపిస్తే అట్టి గెలుపును ఓర్వలేక కుట్ర పూరితంగా నన్ను అప్పటి కలెక్టర్ సహాయంతో ఒడగొట్టడం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి అధికారంలోకి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు ,ఆర్థికంగా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మాకు అప్పజెప్పితే మేము ఉన్న అప్పులకు వడ్డీలను కడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,మేము అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సరంన్నర మాత్రమే అయిందనీ,ఇప్పుడే ఎందుకు అంత ఆవేశ పడుతున్నారో అర్థం కావడం లేదని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే,విప్,మంత్రిగా ఉండి చెయ్యలేని పనులు మేము చేస్తున్నామని ఈర్ష్యతో ఇలాంటి దిగజారుగుడు పనులు చేస్తున్నారని,2004 కి ముందు కొప్పుల ఈశ్వర్ ఆస్తులు ఎంత ఇప్పుడు కొప్పుల ఈశ్వర్ ఆస్తులు ఎంతో అన్ని బయటి తీస్తామని,మేము ఇప్పటి వరకు సహనంతో వ్యవహరించం కానీ ఇప్పుడు ఊరుకునే ప్రసక్తే లేదని అయన అన్నరు ఇక్కడి డిఎంఎఫ్టి నిధులు హరీష్ రావు,కేటీఆర్ తీసుకుంటుంటే అప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నవని,మేడారం నుండి నీళ్లను హరీష్ రావు దోచుకెళ్తుంటే ఎందుకు మాట్లాడలేదని ఆయన పేర్కొన్నారు అదనపు టీఎంసీ పేరుతో వెల్గటూర్ వద్ద విలువ గల రైతుల భూములను తక్కో ధరలకు పోలీసులను పెట్టీ లాక్కున్న పట్టించుకోలేదని,ఎంపీ గా పోటీ చేసి వెంకటస్వామి గారి మూడో తరం వంశీ మీద ఓడిపినప్పుడే మీ పార్టీ మీద ప్రజలకు విశ్వాసం లేదని తెలిసిందని ఆయన అన్నారు ,ఇథనాల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మేము ప్రజల పక్షాన పోరాటం చేస్తే మాపై నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు ఈ రోజు మీరు పోలీసులను పెట్టుకొని మాపై దాడులు చేస్తున్నారు అని చెప్పడం ఎంత వరకు సమంజసమనీ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గగిరెడ్డి తిరుపతి రెడ్డి %ూవీజ% చైర్మన్ రూప్ల నాయక్ అరిగే లింగయ్య కాడే సుర్యనారాయణ కోడారి అంజన్న దేవి జనార్దన్ రవీందర్ రెడ్డి జనగామ తిరుపతి కాంపెల్లి రాజేశం గంధం మహిపాల్ మెండే మహేందర్ మోటపలుకుల కొత్త నరసింలు సంతోష్ కంసాని ఎల్లయ్య ఒరేం చిరంజీవి సొగల తిరుపతి కట్ట రమేష్ అజయ్ అశ్య్ దేవి లావణ్య మందపల్లి మల్లేశమ్ తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన సందర్బంగా మెగా రక్త దానం శిబిరం

## సామ రూపేష్ రెడ్డి ప్రజల మనిషి - ఆడే గజేందర్







**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామ రూపేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బేల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ పాల్గొని మెగా రక్త దానం శిబిరాన్ని ప్రారంభించారు ఈ సంద్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ రూపేష్ రెడ్డి ప్రజల మనిషి అయన ప్రతి రోజూ ప్రజా శ్రేయస్సు కొరకు పటుపడ్తున్న వ్యక్తి అని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మంచి స్థాయికి ఎదగాలని, ప్రజల మధ్యలో ఉండి సేవ చేయాలనీ ఆకాంక్షిస్తూ ఆయనకు అన్ని విధాలుగా ఒక అన్నగా ఉంటానని తెలిపారు అయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో తూనికలు, కొలతల దినోత్సవం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 20( రిపబ్లిక్ న్యూస్ )** నిత్యజీవితంలో తూనికలు,కొలతలు కు ఎంతో ప్రాధాన్యత ఉందని,1875 మే 20 న ప్రపంచ తూనికలు, కొలతలు శాఖ స్థాపించిన సందర్భంగా ఈ దినోత్సవం ను జరుపుకుంటున్నామని ,ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపుతున్నామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ తూనికలు, కొలతలు దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ తో పాటు రిటైర్డ్ తూనికలు, కొలతలు అధికారులు వేణుగోపాల్, శ్రీనివాస్ లు తూకంలో మోసాలపై ఎలా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించారు.కొనుగోలు చేసిన వస్తువుల తూకంలో తేడా వచ్చినా ,గరిష్ట చిల్లర ధర కంటే అధికంగా విక్రయించినా వెంటనే తూనికల,కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,జి.రాజ్ గోపాల్ చారి,దేవేందర్ రావు,నారాయణ,బి.రాజేశ్వర్,నక్క ఇంద్రయ్య, కే.మధుసూదన్ రావు, వీరారెడ్డి,కండ్లే గంగాధర్, కరుణ,విజయ లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

## - ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే 20( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండల కేంద్రంలో ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( ఫ్యాక్స్)లో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం రైతులకు కావాల్సిన పచ్చిరొట్ట విత్తనాలైన జనము, జీలుగుల ను వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి పంపిణీ చేశారు. సేంద్రీయ ఎరువులతో సమానంగా తమ పంట పొలాలకు పనిచేసే పచ్చిరొట్ట విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ గోపిక సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్, కొత్తపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిణి మౌనిక, ఏఎంసీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి. డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బోరకుంట రాజయ్య, లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

## - పోస్టర్ ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 20( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హై స్కూల్ గ్రౌండ్ లో ఈనెల 28న జగిత్యాల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐఎంఏ ) మరియు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవన్ లో శిబిరం యొక్క పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐఎంఏ ) అధ్యక్షుడు డా.హేమంత్, ప్రధాన కార్యదర్శి డా.శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ డా.సుధీర్, వైద్యులు, కిమ్స్ అంకాలజిస్ట్ డాక్టర్ గంగాధర్ వజ్రాల, సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే నెల వచ్చిందంటే శుభ ముహూర్తాలే..!



## శ్రావణ మాసం నుంచి కార్తీక మాసం వరకు పండుగల లిస్ట్ ఇదే

**కర్నూలు బ్యూరో, మే 18 (రిపబ్లిక్ న్యూస్):**

మే నెల వచ్చిందంటే శుభ ముహూర్తాలే ఈ క్యాలెండర్ ఇయర్‌లో ప్రస్తుతం మే నెల కొనసాగుతున్నది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ నెలకు ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఈ సారి మే నెలలో సూర్యుడు, గురువు, రాహువు, కేతువు వంటి కీలక గ్రహాలు రాశిచక్రాలు మారబోతున్నాయి. గురువు వృషభం నుంచి మిథునరాశిలోకి ప్రవేశించబోతున్నాడు. పండుగలు ఎంతో భక్తితో చేసుకుంటారు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో ప్రస్తుతం మే నెల కొనసాగుతున్నది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ నెలకు ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఈ సారి మే నెలలో సూర్యుడు, గురువు, రాహువు, కేతువు వంటి కీలక గ్రహాలు రాశిచక్రాలు మారబోతున్నాయి. గురువు వృషభం నుంచి మిథునరాశిలోకి ప్రవేశించబోతున్నాడు. అలాగే, రాహువు ప్రస్తుతం మీనరాశిలో ఉండగా.. తిరోగమణం చెంది కుంభరాశిలోకి వెళ్లనున్నాడు. కేతువు కన్య రాశి నుంచి సింహరాశిలోకి వెళ్తాడు. ఈ గ్రహాల రాశిచక్రం మార్పుతో జీవితంలో మార్పులు జరుగనున్నాయి. మరో వైపు ఈ నెల శు భప్రదంగా పరిగణిస్తుంటారు. ఎందుకంటే శు భ ముహూర్తాలు మొదలవనున్నాయి. వివాహాలు, కేశఖండనం, గృహప్రవేశాలు వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత శ్రావణ మాసం, తీజ్, రాఖీపౌర్ణమి, జన్మాష్టమి వంటి పండుగల సీజన్ మొదలవుతుంది. ఈ సుముహూర్తాల కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కేవలం పండులు మాత్రమే కాకుండా కుటుంబంలో ఉత్సాహం, భక్తిభావం వెల్లివిరుస్తుంది. శ్రావణ మాసంలోని సోమవారాల్లో శివుడిని కొలుస్తుంటారు. అలాగే, మహిళలు హరియాలి తీజ్‌ని జరుపుకుంటారు. అన్నాచెల్లెల బంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రక్షాబంధన్. జన్మాష్టమి రోజున పెద్ద సంఖ్యలో జనం శ్రీకృష్ణుడిని కొలుస్తుంటారు. ఈ ఏడాది ఏ రోజున ఏ ఉత్సవాలు జరుగనున్నాయి.. ఏ రోజుల్లో ఏం ప్రత్యేకత ఉన్నదో తెలుసుకుందాం పదండి..!

హిందూ క్యాలెండర్ శ్రావణ మాసానికి ప్రత్యేకత ఉన్నది. శ్రావణ మాసంలో పరమేశ్వరుడిని భక్తితో కొలుస్తుంటారు. ప్రతి శ్రావణ సోమవారాల్లో ఉపవాసం ఉంటూ మహాదేవుడిని భక్తితో కొలుస్తారు. పరమేశ్వరుడికి అభిషేకాలు, అర్చనలు చేస్తారు. తద్వారా వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుందని భావిస్తారు. ఈ మాసంలో వర్షరుతువుతో పరిసరాలు పచ్చగా కళకళలాడుతుంటాయి. ఇండ్లన్నీ పూజలతో సందడిగా మారుతాయి. శ్రావణ మాసంలో నోములు, వ్రతాలతో ఇండ్లన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటాయి. శ్రావణ మాసమంటే ఒక పూజలే కాదు ఆనందాల కాలంగా పేర్కొంటారు. శ్రావణం లక్ష్మీదేవి కొలువుండే మాసం. అమ్మవారికి ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. అందుకే వ్రతాలు, నోములు నోచుకునే మహిళలు శ్రావణమాసంలో నోచుకుంటారు. ఈ ఏడాది శ్రావణ మాసం జులై 11 నుంచి ప్రారంభమవుతుంది.

### హరియాలి తీజ్..



పంచాంగం ప్రకారం.. హరియాలి తీజ్ శ్రావణ మాసంలోని శుక్ల పక్ష తృతీయ రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం శ్రావణ మాసం శు క్ల పక్ష తృతీయ తిథి జులై 26న రాత్రి 10.41 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ రోజున శివశక్తులను పూజించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పెరుగుతుందని, వైవాహిక జీవితంలో ఆనందం లభిస్తుంది. హరియాలి తీజ్‌ని కొన్ని ప్రాంతాల్లో హర్తాళిక తీజ్ పేరుతో పిలుస్తారు. ఈ రోజున వివాహితులు భర్త దీర్ఘాయువు కోసం ఉపవాసం ఉంటారు. సింజార (సింధర) కూడా మహిళల కోసం హరియాలీ తీజ్‌లో తల్లి ఇంటి నుంచి వస్తుంది. వివాహమైన ప్రతి మహిళ హరియాలీ తీజ్‌లో పుట్టింటి నుంచి సింజారా రాక కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. పుట్టింటి నుంచి బట్టలు, నగలు, అలంకరణ వస్తువులు, పిండి వంటలను పంపుతారు. ఇదే సింజారా అంటారు. తెలుగు రాష్ట్రాల్లో సారె అని పిలుస్తారు.

### రక్షాబంధన్



ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున రక్షాబంధన్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ పండుగ అన్నాచెల్లెల్ల బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రోజున సోదరీమణులు తమ సోదరులకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షను కోరుకుంటూ చేతికి రాఖీకడుతారు. ప్రతికూలత, దురదృష్టం నుంచి రక్షించేందుకు రక్షాబంధన్‌తో ముడిపడి ఉంటుంది. రక్షాబంధన్ ధరించిన వారి ఆలోచనలు సానుకూలంగా, మనసు ప్రశాంతంగా ఉంటుంది. రక్షాబంధన్ ప్రస్తుతం రాఖీ రూపంలోకి వచ్చినప్పటికీ దాని ఉద్దేశ్యం అన్నాచెల్లెళ్ల బంధాన్ని బలంగా ఉంచుతుందని భావిస్తుంటారు. ప్రతి సంవత్సరం రక్షా బంధన్‌ను ఉత్సాహంతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం రక్షా బంధన్ పండుగ ఆగస్టు 9 రానున్నది.

### శ్రీకృష్ణ జన్మాష్టమి..



ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి బాద్రపద మాసంలోని కృష్ణ పక్ష అష్టమి తిథి నాడు జరుపుకుంటారు. ఈ సంవత్సరం శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ ఆగస్టు 16న జరుపుకుంటాం. ఈ రోజును శ్రీ కృష్ణుడి జన్మదినంగా జరుపుకుంటారు. ఈ తేదీన శ్రీ కృష్ణుడిని పూజించడం ద్వారా భక్తుడి కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. మురళీ మనోహరుడు జన్మించిన రోజును జన్మాష్టమి, గోకులాష్టమి, శ్రీకృష్ణ జయంతి పేరుతో వేడుకలను ఉత్సాహంగా జరుపుతారు. ఈ రోజున చిన్నారులను శ్రీకృష్ణుడి రూపంలో అలంకరిస్తారు. జన్మాష్టమి రోజున వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

### గణేశ్ చతుర్థి..



ప్రతి సంవత్సరం భద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథి నాడు గణేశ్ చతుర్థి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథి నాడు వినాయకుడు అవతరించాడని భక్తుల విశ్వాసం. ఈ రోజున విఘ్నాదిపతిని పూజించడం ద్వారా భక్తుడి కోరికలన్నీ నెరవేరుతాయి. వినాయకుడి ఆశీస్సులు లభించి ఏవైనా కార్యాల్లో అడ్డంకులుంటే తొలగిపోతాయని నమ్మకం. ఈ సంవత్సరం వినాయక చతుర్థి పండుగ ఆగస్టు 27న జరుపుకోనున్నారు. వినాయక చవితి రోజున వినాయకుడిని మండపాల్లో ప్రతిష్ఠించిన నవరాత్రుల పాటు పూజిస్తారు. వేడుకల్లో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఉత్సాహంగా పాల్గొంటారు.

### నవరాత్రి వేడుకలు..



భారతదేశంలో శారదీయ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటారు. ఈ కాలంలో నవరూపాల్లో దుర్గాదేవిని కొలువడం ఆనవాయితీగా వస్తున్నది. దేశవ్యాప్తంగా నలుమూల్లో దుర్గామాతను భక్తులు కొలుస్తారు. ఈ సారి దేవీ నవరాత్రులు సెప్టెంబర్ 22 నుంచి ప్రారంభమై.. అక్టోబర్ 2న ముగియనున్నాయి. నవరాత్రుల సందర్భంగా ఘటాలను స్థాపిస్తారు. ఘటనస్థాపనకు ముహూర్ ఉదయం 6.09 గంటల నుంచి ఉదయం 8.06 గంటల వరకు ఉంది. అలాగే, అభిజీత్ ముహూర్తం ఉదయం 11.49 గంటల నుంచి మధ్యాహ్నం 12.38 గంటలు. తెలంగాణలో నవరాత్రి వేడుకలకు ముందు రోజు నుంచి బతుకమ్మ సంబరాలు మొదలవుతాయి. సద్దుల బతుకమ్మతో సంబురాలు ముగుస్తాయి. ఈ పండుగ కోసం మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఉయ్యాల పాటలు పాడుతూ ఉత్సాహంగా పండుగలో పాల్గొంటారు.

### దసరా పండుగ



అశ్విని మాసంలో శుక్ల పక్ష దశమి రోజున దసరా పండుగ జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. హిందు పండుగల్లో దసరాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పురాణాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం దసరా అక్టోబర్ 2న జరుగుతుంది. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను విజయదశమి అని పిలుస్తారు. ముందు నవరాత్రులు దుర్గపూజ ఉంటుంది. పురాణాల ప్రకారం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం దశమి రోజున రాముడు రావణునిపై విజయం సాధించాడని పండితులు చెబుతున్నారు. పాండవులు వనవాసం వెళ్తూ శమీ వృక్షంపై పెట్టిన తమ ఆయుధాలను తిరిగి తీసుకున్నది ఇదేరోజేనని చెబుతున్నారు. దసరా పండుగ రోజుల్లో రావణ వధ, జమ్మిచెట్టుకు పూజా చేయటం ఆనవాయితీగా వస్తుంది. జగన్మాత దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసుడితో 9 రాత్రులు యుద్ధం చేసి అతన్ని వధించి విజయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకుంటారు.

### కర్వా చౌత్



కర్వా చౌత్ వివాహిత మహిళలు తమ భర్తల దీర్ఘాయువు కోసం ఉపవాసం ఉండి, వారి శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, జమ్మూ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో చాలా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో అట్లతద్ది పేరుతో జరుపుకుంటారు. ఈ పండుగను కార్తీక మాసం కృష్ణ చతుర్థి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం కర్వా చౌత్ అక్టోబర్ 10న జరుపుకోనున్నారు.

### దీపావళి పండుగ..



దీపావళి పండుగ ఐదురోజుల పాటు సాగుతుంది. సంబురాల్లో మూడు రోజున జరుపుకునే పర్వదినమే దీపావళి. వేదవ్యాసుడు రచించిన వరాహ పురాణం ప్రకారం.. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురుడి సంహరిస్తాడు. ఆ మరుసటి రోజునే దీపావళి పండుగ జరుపుకుంటారు. లోకానికి నరకుని పీడ విరగడైనందుకు అందరూ సంతోషంగా జరుపుకునే పండుగే దీపావళి. వాల్మీకి రామాయణం ప్రకారం.. అరణ్యవాసం తర్వాత.. లంకలో రావణుని సంహరించి, రాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చిన సమయంలో ప్రజలు ఆనందంతో ఈ పండుగ జరుపుకున్నారు. ఐదురోజుల పండుగలో అక్టోబర్ 18న ధంతేరాస్. అక్టోబర్ 20న నరక ఛతుర్దశి, అక్టోబర్ 21న దీపావళి, అక్టోబర్ 22న గోవర్ధన పూజ, అక్టోబర్ 23న భాయ్‌దూజ్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

### కార్తీక మాసం



హిందూ క్యాలెండర్‌లో కార్తీక మాసానికి సైతం ప్రత్యేక ఉంటుంది. ఈ మాసం శివకేశవులకు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తీక మాసం మొదలవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం పరమేశ్వరుడి నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకత ఉన్నది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే అన్నీ పండుగ రోజులే. అందులోను కార్తీకమాసం ఈశ్వరారాధనకు చాలా ముఖ్యమైనది. దేశం నలుమూలలా ఉన్న వివిధ ఆలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు, విశేషంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కార్తీక మాసం అక్టోబర్ 8న మొదలై.. నవంబర్ 5తో ముగుస్తుంది.

### ఛట్‌పూజ..



ఛట్ పూజ దేశంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలవారు జరుపుకునే పండుగ. ఛట్ పూజను ప్రధానంగా నాలుగు రోజులు జరుపుకుంటారు. మొదటి రోజును నహాయ్ ఖాయ్, రెండోరోజును ఖర్నా, మూడవ రోజును పెహలా ఆర్ఘ్య, నాల్గో రోజును పార్నాగా పేర్కొంటారు. ఛట్ పూజ చేసేవారు అత్యంత నిష్ఠగా నహాయ్‌ఖాయ్ ఆచరిస్తారు. ఎక్కువగా మహిళలే ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే సంక్రాంతికి ఛట్ పూజ దగ్గరగా ఉంటుంది. సకల సృష్టికి ఆధారమైన సూర్యభగవానున్ని ఈ పండుగ సందర్భంగా కొలుస్తారు. మోకాలి లోతు వరకు నీటిలో నిలబడి సూర్యదేవునికి ఆర్ఘ్యప్రసాదాలను సమర్పించడం ఈ పూజ ప్రత్యేకత. వెదురు గంప లేదా చాటలో పళ్లను ఉంచి అస్తమించే సూర్యునికి, ఉదయించే సూర్యునికి ప్రసాదంగా సమర్పిస్తారు. అక్టోబర్ 25న నహాయ్ ఖాయ్, 26న ఖర్నా, 27న మెహలా ఆర్ఘ్య, 28న పార్నాతో వేడుకలు ముగుస్తాయి.



## నంద్యాల పట్టణ కేంద్రంలో బైటి పేట నందు

# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**సరైన ధ్రువపత్రాలు లేని పది మోటార్ సైకిళ్లు, రెండు ఆటోలు స్వాధీనం**

**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే రౌడీ షీట్ ఓపెన్....పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరిక...**





**నంద్యాల క్రైం, మే 20, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా పట్టణ కేంద్రంలోని బైటి పేట నందు నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు, క్యూఆర్టీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్ ఆపరేషన్ నందు అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బైటి పేటలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనుమానితులు మరియు నేరచరిత్ర గలవారు, రౌడీ షీటర్ల ఇళ్లని తనిఖీచేసి సరైన ధ్రువపత్రాలు లేని 10 బైక్ లు 2 ఆటో లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం బైటి పేట లోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి పత్రాలు లేని వాహనాలను కొనడం, తాకట్టు పెట్టుకోడం, దొంగలించడం లాంటి పనులు చేయరాదని,గంజాయి రవాణా ,విక్రయం లాంటి నేరాలు చేస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రౌడీ షీట్లు ఓపెన్ చేసి పీడీ ఆక్ట్ పెడతామని హెచ్చరించారు. మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. రాత్రి 10 తరువాత అనవసరం గా బయట తిరిగితే బౌండ్ ఓవర్ కేసు లు పెడతామని రౌడీషీటర్ల మీద, సస్పెక్ట్ షీటర్ల కదలికల మీద గట్టి నిఘా ఉంచడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను

# సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి, మే 20, రిపబ్లిక్ న్యూస్ :-**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను ఎప్పటికపుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికలను వారం రోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుండి మార్చి 2025 వరకు 287 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471 మంది బాధితులకు సంబంధించి రూ.6.27 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏప్రిల్-2025 నుండి మే-2025 వరకు 15 మంది పై ఎఫ్ఐఆర్ కాగా 31 మంది బాధితులకు రూ.45.62 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా కేసులకు సంబంధించి ఇంకా రూ.1.73 కోట్ల రూపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్డీఓలు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో స్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడానికి 5 లక్షల నుండి 8 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత నిధులతో క్రీమటోరియం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.



**సఫాయికర్మాచార్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తాం**
సఫాయి కర్మాచారులు కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగిన మాస్కులు, గ్లౌజులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సఫాయి కర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జావాలి అల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, అదనపు మున్సిపల్ కమీషనర్ దాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి శ్రామికుల సంఖ్యను గణనీయంగా పెంచండి

**గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, మే 20, రిపబ్లిక్ న్యూస్ :-**
గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టి ఉపాధి శ్రామికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులు, ఎంపీడీవోలు స్పెషల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులు చేపట్టి జిల్లాలోని అన్ని గ్రామ పచాయతీలలో ప్రతిరోజు 1.25 లక్షల మంది ఉపాధి శ్రామికులు హాజరయ్యేలా సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. కొలతల ప్రకారం శ్రామికులచే పనులు చేయించి దినసరి సరాసరి రేటు గణనీయంగా పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పనులు చేసేందుకు ఇది సరైన సమయమని రోజురోజుకు శ్రామికులను పెంచుకుంటూ పని దినాల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. నందికొట్కూరు, మిడుతూరు, బనగానపల్లి, బేతంచెర్ల మండలాలలో యావరేజ్ రేటు 262 రూపాయలు కన్నా ఎక్కువగా రావడంలేదని సరాసరి రేటు పెంచేందుకు క్షేత్రస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాకు మంజూరు చేసిన ఫారం పాండ్లు, పశువుల నీటి తొట్లు, గోకులం షెడ్లు, సోక్ పిట్స్ తదితర పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1000 ఎకరాలు పశుగ్రాస అభివృద్ధికి, 4 వేల ఎకరాలు పండ్ల తోటల అభివృద్ధికి పనులు గుర్తించి పరిపాలనా మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు.




**గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి**
రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన 9432 గృహాల లక్ష్యాన్ని ఇళ్ల నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఇంజనీర్లు ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2950 ఇళ్లు పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలని సూచించారు. పురోగతి తక్కువగా ఉన్న జూపాడుబంగ్లా, పాములపాడు, ఆళ్లగడ్డ, వెలుగోడు, సిరివెళ్ల తదితర మండలాలలో ఇళ్ల నిర్మాణాల పురోగతి తక్కువగా ఉందని లబ్ధిదారులను మోటివేట్ చేసి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రూఫ్ స్థాయిలో ఉన్న 1782, రూఫ్ కాస్ట్ లో వున్న 533 గృహాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. అన్ని గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వచ్చే నెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఈఈ లను ఆమె ఆదేశించారు. అలాగే పిఎం జన్మాన్ కింద మంజూరైన 526 గృహాలను కూడా సెప్టెంబర్ 30 నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలు ఇచ్చే అంశాన్ని లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి

**: విశ్వ హిందూ పరిషత్**



**నంద్యాల మే 20( రిపబ్లిక్ న్యూస్) :**గత 8 సంవత్సరాలు గా హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ - నంద్యాల వారి ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని అటువంటి అంజనీ పుత్రుని జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరుపబోతున్నామని తెలిపారు. శోభాయాత్ర సహ ప్రముఖ్ యర్రగుంట్ల రాం ప్రసాద్ మాట్లాడుతూ 22 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట , చెక్క భజనలతో , హనుమ వేషధారణలతో మరియు దైవ భక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో సాగుతుందని తెలిపారు. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ మాట్లాడుతూ హైందవ శంఖారావం హిందూ సమాజంలో నింపిన స్ఫూర్తికి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనే ఈ శోభాయాత్ర లో నంద్యాల నగర వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ శేష సాయి , కమ్మయ్య , మోహన్ కిరణ్ , చింతలపల్లె వాసు , హిమ శేఖర్ , వెంకట సుబ్బారెడ్డి తదితర కార్యకర్తలు పాగొన్నారు.

## ఓర్వకల్లు నుంచి విజయవాడకు విమాన సర్వీసు ను ప్రారంభించేందుకు అనుమతి

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**ఓర్వకల్ రిపబ్లిక్ న్యూస్**
మార్చి నెలలో ప్రజల సౌకర్య నంద్యాల జిల్లా ఓర్వకల్లు కర్నూల్ విమానాశ్రయం నుంచి విజయవాడకు విజయవాడ విమానాశ్రయం కు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్ సభ టిడిపి డిప్యూటీ స్టార్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజ రపు రామ్మోహన్ నాయుడుకు వినతి పత్రాన్ని సమర్పించారు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతికి సానుకూలంగా పరిగణించిన కేంద్ర పౌర విమాన యాన శాఖ జులై రెండవ తేదీ నుండి వారానికి మూడు రోజులు సోమవారం బుధవారం శుక్రవారం కర్నూలు విజయవాడ మధ్య విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ఆదేశాలు అందాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు తన విజ్ఞప్తి స్వీకరించి అమలు చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు నా తరపున మా ఉమ్మడి జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు

## గంజాయి కేసులో నలుగురికి ఐదు సంవత్సరాల కఠిన శిక్ష

**రూ.25,000 జరిమానా విధించిన న్యాయస్థానం**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్ష తప్పదు**



నంద్యాల క్రైం, మే 20, (రిపబ్లిక్ న్యూస్): డోన్ పట్టణ శివారులోని ఆంజనేయ స్వామి దేవాలయం సమీప ప్రాంతంలో పోలీసులు గస్తీ చేస్తుండగా, నలుగురు నిందితులు గంజాయిని చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేస్తుండగా గుర్తించి, వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 1.2 కిలోల గంజాయి, ఖాళీ ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు గంజాయిని డోన్, పరిసర ప్రాంతాల్లో విక్రయించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్టు వెల్లడైంది. నంద్యాల జిల్లా డోన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదు కాగా నలుగురు నిందితులకు గౌరవ నంద్యాల జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు వారు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ప్రతి ఒక్కరికి రూ.25,000 జరిమానా విధించారు. పోలీసులు సేకరించిన పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సరళదేవి వాదనలు వినిపించగా, న్యాయమూర్తి కమలాదేవి నిందితులకు శిక్ష విధించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో శ్రమించి, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com